నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

సోమవారం 9 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 9, 2023

SANGAREDDY






# గులాబీ జోరు

## కండ్లముందు కనిపిస్తున్న అభివృద్ధి

ఇంటింటికీ సంక్షేమ ఫలాలతో పార్టీకి ఆదరణ

క్షేత్రస్థాయిలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో వందేండ్ల అభివృద్ధి జరగడంతో పాటు ఇంటిం టికీ సంక్షేమ ఫలాలు అందు తున్నాయి. అంతేకాకుండా నిత్యం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ అండగా నిలుస్తున్నారు. దీంతో బీఆర్ఎస్‌కు క్షేత్రస్థాయిలో మంచి పట్టు ఉన్నది. ప్రజలు కూడా బీఆర్ఎస్‌ను తమ ఇంటి పార్టీగా భావిస్తూ బాగా ఆద రిస్తున్నారు. ఇవన్నీ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బాగా అనుకూలించే అంశాలు.

మధ్య పేజీల్లో..

- ఉమ్మడి మెదక్ జిల్లాలో మంత్రి హరీశ్‌రావు సుడిగాలి పర్యటనలు
- పార్టీ అభ్యర్థులు, నేతలను సమన్వయం చేస్తూ ముందుకు
- భారీ బహిరంగ సభల్లో తన యాస, మాట, అభివృద్ధి లెక్కలతో వివరణ
- ప్రతిపక్షాలను చెడుగుడు ఆడుకుంటున్న మంత్రి
- క్షేత్రస్థాయిలో ఉత్సాహంగా పాల్గొంటున్న గులాబీ నేతలు
- బీఆర్ఎస్ సభలకు అనూహ్య స్పందన
- నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు

**ఎన్నికలు సమీపిస్తుండడంతో** భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) జోరు మీదున్నది. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో అందరి దృష్టి ఇక్కడే ఉంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని పదికి పది స్థానాలను గెలిచి క్లీన్‌స్వీప్ చేయాలని బీఆర్ఎస్ పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నది. బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించిన తర్వాత మెదక్ జిల్లాకేంద్రంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో పార్టీ క్యాడర్‌లో జోష్ పెరిగింది. ఇదే సభలో మంత్రి హరీశ్‌రావు పదికి పది స్థానాలు గెలుచుకొని సీఎం కేసీఆర్‌కు కానుక ఇద్దామని పిలుపునిచ్చారు. 'మా మద్దతు బీఆర్ఎస్ పార్టీకే.. మాఓటు సీఎం కేసీఆర్‌కే వేస్తాం... మంత్రి హరీశ్‌రావుకే మా మద్దతు' అంటూ గ్రామాలు, పట్టణాల్లో అన్ని వర్గాల ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. కాగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు పట్టణాలు, గ్రామాలను చుట్టేస్తూ ప్రజలతో మమేకం అవుతున్నారు. పథకాలు, అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయిస్తూ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఉమ్మడి మెదక్ జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. భారీ బహి రంగ సభలతో ప్రతిపక్ష పార్టీలను డైలమాలో పడేస్తున్నారు. బీఆర్ఎస్ జోరును చూసి కాంగ్రెస్, బీజేపీల్లో వణుకు మొదలైంది. ఆ పార్టీ శ్రేణుల్లో నిర్వేదం నెలకొంది.

*– సిద్దిపేట, అక్టోబర్ 8(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



# కాంగ్రెస్‌కు చోటులేదు.. బీఆర్ఎస్‌కు తిరుగులేదు

## నియోజకవర్గంలో 'హస్తం' ఖాళీ

- ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం చేరికలు
- ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం
- సీఎం కేసీఆర్ హయాంలో పల్లెల్లో ప్రగతి పరుగులు
- అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్
- బీఆర్ఎస్‌లో చేరిన అల్లాయిపేట, పోసానిపేట్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

నిపుణ IV లో..



అందోల్: ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన అల్మాయిపేట్ కాంగ్రెస్ నాయకులు, యువకులు

# సహకార సంఘాల అభివృద్ధికి కృషి

- దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణలో అమలు
- 60 ఏండ్ల గోసను తొమ్మిదేండ్లలో తీర్చిన సీఎం కేసీఆర్
- అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యువతదే
- వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి
- చేగుంట మండలంలో పర్యటన
- వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం
- బీ కొండాపూర్‌లో యువ గర్జన సమావేశం

2



చేగుంట: ఇబ్రహీంపూర్‌లో సహకారం సంఘం మొదటి అంతుస్తు భవనాన్ని ప్రారంభిస్తున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

# సంతోషంగా సొంతింటికి

- డబుల్ బెడ్ రూమ్‌లతో పేదోడి సొంతింటి కల సాకారం
- రూపాయి ఖర్చులేకుండా అందిస్తున్న సీఎం కేసీఆర్
- బతుకమ్మ చీరలతో మహిళలకు సముచిత గౌరవం
- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, డబ్ల్యూసీ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి
- వెల్దుర్తి మండలం ఉప్పలింగాపూర్‌లో 48 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ

8

**రూపాయి ఖర్చు లేకుండా** డబుల్ బెడ్ రూమ్‌లను ఉచితంగా అందజేస్తూ నిరుపేదల సొంతింటి కలను సీఎం కేసీఆర్ సాకారం చేస్తున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌ప ర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం వెల్దుర్తి మండలం ఉప్పలిం గాపూర్‌లో నిర్మించిన 48 డబుల్ ఇండ్లను ప్రారంభించి, మహిళలకు బతుకమ్మ చీరలు, క్రీడాపరికరాలను డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డితో కలిసి వారు అందజేశారు. నిజాంపేట మండలం నందిగామలో ఎంపీపీ సిద్ధిరా ములు, సర్పంచ్ ప్రీతితో కలిసి 40 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పట్టాలు అందజేశారు. *– వెల్దుర్తి/ నిజాంపేట,అక్టోబర్ 8*



వెల్దుర్తి: ఉప్పలింగాపూర్‌లో రెండు పడక గదుల ఇండ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి